Name : ...................................................................................... Section : .............. Roll No : ...........................

C - 13

*Government*
Telugu Reader – 5

# QUARTERLY EXAMINATIONS
## (SUMMATIVE ASSESSMENT - I)

***Telugu***

**Class : 5** **Time : 2½ Hours**

***Syllabus***

Lessons : 1 – 8

School Stamp

| విద్యా ప్రమాణం | I | II | III | IV | V | VI | VII | మొత్తం గ్రేడు |
|---|---|---|---|---|---|---|---|---|
| గ్రేడు | | | | | | | | |

**I. వినడం, ఆలోచించి చెప్పడం.**

**1. క్రింది చిత్రం చూడండి. దిగువన అడిగిన ప్రశ్నలకు జవాబులు చెప్పండి.**



**ప్రశ్నలు :**

1) చిత్రంలోని వాళ్ళు ఎవరై ఉంటారు ? వాళ్ళ చేతుల్లో ఏం ఉంది ?

2) వాళ్ళందరూ జెండాను ఎందుకలా తీసుకెళ్తున్నారు ?

3) మనదేశ జెండా గురించి మీకు తెలిసినది చెప్పండి.

**2. క్రింది ప్రశ్నలకు ఆలోచించి జవాబులు చెప్పండి.**

1) నీకు తెలిసిన ఒక పుణ్యక్షేత్రం గురించి చెప్పండి.

2) మొక్కలు ఎదగాలంటే ఏమి చేయాలి ?

3) జాతీయ జెండాను ఎక్కడెక్కడ, ఎప్పుడెప్పుడు ఎగురవేస్తారో చెప్పండి.

**II. ధారాళంగా చదవడం – అర్థం చేసుకొని చెప్పడం. వ్రాయడం.**

**1. గేయం ఆధారంగా క్రింది పదాలు జతపరచి వ్రాయండి.**

| | | |
|---|---|---|
| నిజమైన ప్రేమతో | – | కలుపు తీస్తాము |
| ఇరవైన కరుణతో | – | మురిపెంబు మాకు |
| మొగ్గ తొడిగిననాడు | – | నీళ్ళు పోస్తాము |
| గాటంపు ప్రీతితో | – | ఎరువు వేస్తాము |
| శ్రద్ధగా దిన దినం | – | చిటి విందు మాకు |
| చిగురు వేసిననాడు | – | వృద్ధి చేస్తాము |

**వాక్యాలు :**

1) ______________________________

2) ______________________________

3) ______________________________

4) ______________________________

5) ______________________________

6) ______________________________

**2. 'త్రిలింగాలు' పాఠం ఆధారంగా క్రింది పట్టికలో శ్రీశైలం, దక్షారామం, కాళేశ్వరం వివరాలు నమోదు చేయండి.**

| స్థలం | నది పేరు | దేవాలయం పేరు | చూడదగిన అంశాలు |
|---|---|---|---|
| 1) శ్రీశైలం<br>2) దక్షారామం<br>3) కాళేశ్వరం | | | |

**III. 1. క్రింది లఘు ప్రశ్నలలో ఏవైనా మూడు ప్రశ్నలకు జవాబులు రెండు లేక మూడు వాక్యాల్లో జవాబులు వ్రాయండి.**

1) బ్రిటీష్ వారి పైశాచకత్వం నశించిందని కవి ఎందుకు అన్నాడు ?

2) కాళేశ్వరం ప్రత్యేకతలను తెలపండి.

3) తోట అందాలు ఎలా విందు చేస్తున్నాయో వ్రాయండి.

4) గోపీ గురించి మూడు వాక్యాలు వ్రాయండి.

5) "రైతు మనకు తిండి పెట్టే దేవుడు" దీన్ని నీవెలా సమర్థిస్తావు ? వివరించండి.

6) జ్యోత్స్నలో మీకు ఏమి నచ్చింది ? ఎందుకు ?

**2. క్రింది వ్యాసరూప ప్రశ్నలలో రెండింటికి పది వాక్యాల్లో జవాబులు వ్రాయండి.**

1) సౌజన్య గురించి సొంతమాటల్లో వ్రాయండి.

2) 'మా తోట' గేయ సారాంశం వ్రాయండి.

3) పింగళి వెంకయ్య గురించి సొంతమాటల్లో వ్రాయండి.

4) 'స్వతంత్రోత్సవం' గేయ సారాంశం వ్రాయండి.

**IV. 1. క్రింది వాక్యాలలో గీత గీసిన పదాలకు అర్థాలు వ్రాయండి.**

1) భారత సవిత్రికి వందనం చేయాలి. ( ____________________ )

2) కౌరవ పాండవుల పోరులో ఎందరో వీరులు మరణించారు. ( ____________________ )

3) శత్రువులతో పోరాడటానికి అవసరమైన బలగాలను సమీకరించారు. ( ____________________ )

**2. తెలుగు నేలపై ప్రవహిస్తున్న నదులు క్రింది గళ్ళలో ఉన్నాయి. వాటిని వెతికి వ్రాయండి**

| | | | | | |
|---|---|---|---|---|---|
| వం | శ | ధా | ర | హం | ద్రీ |
| ప్రా | ష్ణా | పె | జీ | మూ | తుం |
| ణ | కృ | న్నా | మం | సీ | గ |
| హి | గో | దా | వ | రి | భ |
| త | గౌ | త | మి | వే | ద్ర |
| నా | గా | వ | ళి | కా | య |

**ఉదా :** ______ ______

______ ______

______ ______

______ ______

______ ______

______ ______

**3. క్రింది పదాలను ఒకే వాక్యంలో ఉపయోగించి సొంతవాక్యాలు వ్రాయండి.**

1) నాన్న, పొలం, అన్నం : ______________________

2) ఉప్పు, పైరు, పిట్టలు : ______________________

3) రైతు, పంట, పండుగ : ______________________

**4. క్రింది పదాలకు పర్యాయపదాలు వ్రాయండి.**

1) నేస్తం : ______________________

2) దుస్తులు : ______________________

3) ఎదుగుదల : ______________________

**V. క్రింది ప్రశ్నలలో ఏదైనా ఒక దానికి జవాబు వ్రాయండి.**

1) దేశభక్తిని పెంపొందించే నినాదాలు వ్రాయండి.

2) మీరు నిన్నటి రోజున ఏమేం చేశారో దినచర్య రూపంలో వ్రాయండి.

3) గోపీకి, షావుకారుకు మధ్య జరిగిన సంఘటనను సంభాషణ రూపంలో వ్రాయండి.

**VI. క్రింది వానిలో ఒకదానికి జవాబు వ్రాయండి.**

1) 'రైతు దేశానికి వెన్నెముక' అని అంటారు కదా ! రైతు గొప్పతనాన్ని ప్రశంసిస్తూ ఒక పేరా వ్రాయండి.

2) వివిధ ప్రాంతాలు లేదా దర్శనీయ స్థలాలకు ఎందుకు వెళ్ళాలి ? ఇలా వెళ్ళడానికి ఏ ఏ జాగ్రత్తలు తీసుకోవాలి ?

**VII. 1.క్రింది వాక్యాలను చదవండి. అవి ఏ కాలాన్ని తెలియజేస్తున్నాయో వ్రాయండి.**

1) అతడు కవిత్వం రాస్తున్నాడు. ______________________

2) రజని కూరగాయలు కొన్నది. ______________________

3) నితీష్ క్రికెట్ పోటీకి వెళ్తాడు. ______________________

**2. క్రింది వాక్యాలను కలిపి ఒకే వాక్యంగా వ్రాయండి.**

1) భాస్కర్ సంచి తీసుకున్నాడు. భాస్కర్ రైతు బజారుకు వెళ్ళాడు.

2) రహీం రైల్వేస్టేషన్‌కు వెళ్ళాడు. రహీం రైలు ఎక్కాడు.

3) రవి గుంటూరు వెళ్ళాడు. రవి బంధువుల ఇంటికి వెళ్ళాడు.

**3. క్రింది వాక్యాలను చదవండి. ఇవ్వబడిన పట్టికలో కర్త, కర్మ, క్రియలను గుర్తించండి.**

1) యాదయ్య సౌజన్యకు బహుమతి ఇచ్చాడు.

2) తాబేలు కుందేలును ఓడించింది.

3) సైనానెహ్వాల్ బ్యాడ్మింటన్ ఆటలో చైనా దేశపు క్రీడాకారిణిని ఓడించింది.

4) ఆమె పతకం సాధించింది.

| కర్త | కర్మ | క్రియ |
|---|---|---|
| | | |

❁ ❁ ❁